BHARATH SAMACHAR DIGITAL

4, జనవరి 2026, ఆదివారం

భారత్ సమాచార్

ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు



భారత్ సమాచార్ నెట్, నల్గొండ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి ఫూలే 195వ జయంతి వేడుకలను త్రిపురారంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" జరిపి, ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నూతన సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ మాట్లాడుతూ.. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన విప్లవ వనిత సావిత్రిబాయి అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన గొప్ప వ్యక్తి ఆమె అని ప్రశంసించారు.

విశిష్ట అతిథి బైరం రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందిమల్ల దామోదర్, కరస్పాండెంట్ వెంకటరెడ్డి పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో మహిళా ఉపాధ్యాయులు కవిత, క్రాంతి, మానస, మాధవి, సరిత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

© 2026 Bharath Samachar